ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20-10-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" సత్ఫలితాలిస్తోందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.
2. దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీ నియంత్రణకు సికింద్రాబాద్ సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్ లలో అవసరమైన ఏర్పాట్లు చేశామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.
3. దీపావళి పండగను రాష్ట్ర వ్యాప్తంగా సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. రాష్ట్రంలో నూనెగింజలతో పాటు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

---------------------------

**Kishan Reddy:**

దేశంలో నక్సలిజాన్ని వచ్చే ఏడాది మార్చి 31 నాటికి, పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన **"ఆపరేషన్ కగార్"** సత్ఫలితాలిస్తోందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి **జి. కిషన్ రెడ్డి** తెలిపారు. గత మూడు రోజుల్లోనే **300 మందికి పైగా నక్సలైట్లు ఆయుధాలు వదిలి లొంగిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు.** లొంగిపోయిన నక్సలైట్లలో **అధిక శాతం తెలుగు రాష్ట్రాలకు చెందినవారేనని,** ఇది ఒక కీలకమైన, సానుకూల పరిణామమని పేర్కొన్నారు. "దశాబ్దాలుగా నక్సలిజం కారణంగా అభివృద్ధికి దూరమై అనేక

జిల్లాలు ఇప్పుడు నూతన దిశగా అడుగులు వేస్తున్నాయని, దేశం దీపావళి పండుగను జరుపుకుంటున్న ఈ సమయంలో, ఈ ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు ప్రయాణిస్తుండడం ఆనందదాయకమని," మంత్రి తెలిపారు.

**ప్రెస్ నోట్**

-------------------------------

**ASHWINI- ANAND VIHAR VISIT**

దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీ నియంత్రణకు సికింద్రాబాద్ సహా దేశంలోని అన్ని ప్రధాన రైల్వే స్టేషన్ లలో అవసరమైన ఏర్పాట్లు చేశామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రైల్వే అధికారులతో కలిసి మంత్రి నిన్న రాత్రి ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రయాణికులతో సంభాషించి, ఏర్పాట్ల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైల్వే కార్యకలాపాలకు సంబంధించి తప్పుదారి పట్టించే వీడియోలను ప్రసారం చేయడం వల్ల, ప్రయాణీకుల్లో గందరగోళాన్ని సృష్టిస్తాయని, అందువల్ల వాటిని షేర్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమంలో రైల్వేల గురించి నకిలీ వీడియోలను ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

**-------------------------------**

**Agri Minister:**

రాష్ట్రంలో నూనెగింజలతో పాటు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రేపటినుంచి జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో పప్పుదినుసులలో అధిక దిగుబడినిచ్చే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి, అధికారులను ఆదేశించారు.

ఎల్లుండి 22 వ తేదీ నుంచి రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా –సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి సేకరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలిపారు. క్వింటాల్ పొడవు పింజ పత్తిని 8వేలా 110 రూపాయల వంతున కొనుగోలు చేస్తామని తెలిపారు.

**డెస్క్**

----------------------------

**Police Commemoration Day:**

రేపటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రేపు హైదారాబాద్ , గోషామహల్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని, వీరిలో తెలంగాణకు చెందిన వారు ఐదుగురున్నారని తెలిపారు.

**పిటిసి,హైదరాబాద్**

**-------------------------**

**దీపావళి....**

ఈరోజు దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఈ పండుగను ఇళ్ళు, దేవాలయాలతో పాటు ఇతర ప్రదేశాలలో దీపాలు వెలిగించి జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రజలు లక్ష్మీదేవిని పూజిస్తారు. వివిధ నగరాల్లోని వీధులు, మార్కెట్లను రంగురంగుల లైట్లు, పూలతో అలంకరించారు. దీపావళి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణాగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తితో, స్వదేశీ తయారీదారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ లో వివిధ కార్యాలయాలు మార్కెట్లు, కూడళ్లను దీపావళిసందర్భంగా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్ , చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని

దర్శించుకుంటున్నారు. తమ జీవితాల్లో వెలుగులు నింపాలని మొక్కులు చెల్లించుకుంటున్నారు. అధిక సంఖ్యలో భక్తుల రాకతో నిర్వాహకులు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భాగ్యలక్ష్మి అమ్మవారిని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, ఆ పార్టీ నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలలో వివిధ ఆలయాలలో దీపావళి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**NSD, MSL and Ptcs**

--------------------------

**దీపావళి –అప్రమత్తత:**

దీపావళి పర్వదినం సందర్బంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగాs అందరి జీవితాలలో వెలుగులు నిండాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచా విషయంలో జాగ్రత్తలు తీసుకుని, సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దీపావళి నేపథ్యంలో అన్ని హాస్పిటళ్లలో డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్ సరోజిని దేవి ఐ హాస్పిటల్, ఇతర హాస్పిటళ్లలోని కంటి చికిత్స విభాగాల్లో డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అందుబాటులోని ఉండాలని సూచించారు.

**-పిటిసి, సంగారెడ్డి**

---------------------------

**దీపావళి జిల్లాలు**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాలలో దీపావళి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెండు జిల్లాల ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. నిన్న రాత్రి వరంగల్ లోని కరీమాబాద్ లో నరకాసుర వధ ఉత్సవాలను నిర్వహించారు. ఉర్సు గుట్ట వద్ద ఏర్పాటుచేసిన 58 అడుగుల నరకాసుర ప్రతిమను బాణాసంచాతో కాల్చే కార్యక్రమాన్ని మేయర్ గుండు

సుధారాణి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాకారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో నరక చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరక చతుర్దశి సందర్భంగా జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**PTCS**

------------------------

**ఆలయ పనులు..**

శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి మార్గదర్శనం మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ధర్మ విజయ యాత్రలో భాగంగా వేముల వాడ విచ్చేసిన , శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి మహాస్వామిని మంత్రి దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో మంత్రి మాట్లాడారు.

(**Sound Byte - Ponnam Prabhakar**)-

పక్కా ప్రణాళికతో వేములవాడ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి స్వామివారి సూచనల మేరకు ఆలయ అభివృద్ధికి ముందుకు వెళ్తామని ప్రకటించారు.

**పీటీసీ - కరీంనగర్**

-------------------------

**బంతిసాగులో భళా:**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మహిళా రైతు గొల్లపల్లి లత అందరిలా కాకుండా విబిన్నంగా ఆలోచించి బంతి పూల సాగు చేసి లాభాలు గడిస్తోంది.. బంతి సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్న గొల్లపల్లి లత ఆకాశవాణి ప్రతినిధి సంపత్ కుమార్ తో మాట్లాడుతూ...

**(సౌండ్ బైట్ గొల్లపల్లి లత ,మహిళా రైతు)**

**పీటీసీ - కరీంనగర్**

----------------------------

**మంచిర్యాల –జిఎస్టీ..:**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో మంచిర్యాల జిల్లా లో వాహనాల కొనుగోలు సంఖ్య పెరిగిందని జిల్లా రవాణాశాఖ అధికారి సంతోష్ తెలిపారు...జీఎస్టీ తగ్గుదల తర్వాత జిల్లాలో ద్విచక్ర వాహనాలు 204, కార్లు 44, ఆటోలు అయినట్లు తెలిపారు.

**పిటిసి, మంచిర్యాల**

--------------------------

**సైబర్ మోసాలు:**

వరంగల్ జిల్లాలో ఏసీబీ పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలకు ఏసీబీ పేరుతో ఎటువంటి కాల్స్ వచ్చినా స్పందించవలసిన అవసరం లేదని వరంగల్ ఎసిబి డిఎస్పీ సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**ఫిటిసి, వరంగల్**

----------------------------------------